క్లుప్తంగా

మెనూ అమలు చేయాలి



వసతి గృహాన్ని పరిశీలిస్తున్న డీఎల్ఎస్ఏ కార్యదర్శి సన్యాసినాయుడు

శ్రీకాకుళం పాతబస్టాండ్: నిబంధన మేరకు మెనూ అమలుచేసి విద్యార్థులకు పూర్తిస్థాయి వసతులు సమకూర్చాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆర్.సన్యాసినాయుడు సూచించారు. శుక్రవారం న్యూ కాలనీ డైమండ్ పార్కు వద్ద బీసీ పోస్టుమెట్రిక్ హాస్టల్‌ను సందర్శించి సౌకర్యాలపై ఆరా తీశారు. కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ త్రివేణి, న్యాయవాది ఇందిరా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆ నేత్రాలు సజీవం



జనార్దనరావు(ఫైల్)

శ్రీకాకుళం కల్చరల్: నేత్రదానం ఎంతో గొప్పదని రెడ్‌క్రాస్ సభ్యుడు వి.శశిభూషణరాజు అన్నారు. నగరంలోని పుణ్యపువీధికి చెందిన బి.జనార్దనరావు (73) గుండెపోటుకు గురై శుక్రవారం మృతిచెందారు. కుటుంబ సభ్యుల సహకారంతో రెడ్‌క్రాస్ మగటపల్లి కల్యాణ్ నేత్ర సేకరణ కేంద్రం ద్వారా నేత్రాల కార్నియాను సేకరించి విశాఖలోని మోహిసిన్ ఐ బ్యాంకుకు తరలించారు. కార్యక్రమంలో టెక్నీషియన్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

గణిత బోధన స్థాయి మారాలి



మాట్లాడుతున్న రాష్ట్ర పరిశీలకుడు ప్రవీణ్

గార: గణితంలో బోధనా స్థాయి పెరగాలని, ప్రతి విద్యార్థి కనీస అభ్యసన స్థాయి కలిగి ఉండాలని రాష్ట్ర పరిశీలకుడు ఏ.ప్రవీణ్ అన్నారు. అంపోలు జెడ్పీ హైస్కూల్‌లో రెండు రోజుల పాటు గార మండల గణిత ఉపాధ్యాయులకు ఎల్.ఐ.పి శిక్షణ నిర్వహిస్తున్నారు. తరగతి నిర్వహణపై పలు సూచనలు చేసారు. విద్యార్థులకు ఆసక్తి కలిగేలా బోధన జరగాలన్నారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఏఎంవో గుండ లక్ష్మీనారాయణ, కో–ఆర్డినేటర్ పూడి జనార్దనరావు, హెచ్‌ఎం జ్యోతి లక్ష్మీనారాయణ, డీఆర్‌పీ ఎంవీఆర్ ప్రభాకరశాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

కరువు ప్రాంత రైతులను ఆదుకోవాలి



డీఆర్‌ఓకు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

శ్రీకాకుళం పాతబస్టాండ్: ఈ ఏడాది తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడి పంటలు దెబ్బతిన్నందున రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తి కోరారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా రెవెన్యూ అధికారికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి అనపాన షణ్ముఖరావు, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఉప్పాడ సూర్యనారాయణ, చుక్క రాము, ముడిదాన భాస్కర రావు, మత్స్య కార్మిక సంఘం నాయకులు నాగుల తవుడు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి



విద్యార్థులతో ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు

రణస్థలం: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోను రాణించాలని కొవ్వాడ సర్పంచ్ అల్లిపల్లి రాముడు అన్నారు. కొవ్వాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మండల స్థాయిలో జరిగిన గిగ్స్ పోటీల్లో వాలీబాల్, ఖోఖో, కబడ్డీ విభాగాల్లో ప్రథమ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం, గ్రామ పెద్దలు వారిని శుక్రవారం అభినందించారు. పాఠశాల హెచ్‌ఎం టి.పద్మావతి, ఎంపీటీసీ సభ్యుడు సూరాడ రాముడు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మైలపల్లి అప్పన్న, ఉపాధ్యాయులు ఉన్నారు.

ఖైదీలకు ఉచిత న్యాయ సహాయం



మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి సన్యాసినాయుడు

గార: ఖైదీలకు ఉచిత న్యాయ సహాయం అందజేస్తామని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఆర్.సన్యాసినాయుడు అన్నారు. శుక్రవారం అంపోలు జిల్లా జైలును సందర్శించి ఖైదీలకు అందుతున్న వసతులను పరిశీలించారు. కార్యక్రమంలో పుట్టా అంజనీకుమార్, పి.హర్షవర్దన్ , డిప్యూటీ జైలర్ దివాకర్‌నాయుడు, ఉదయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

● తెప్పోత్సవం..

పులకించిన భక్తజనం

కార్తీక ద్వాదశి సందర్భంగా శ్రీకాకుళం నియోజకవర్గంలో ఆధ్యాత్మికత వెల్లివిరిసింది. అరసవల్లి ఇంద్ర పుష్కరిణిలో సూర్యనారాయణ స్వామి, శ్రీకూర్మం శ్వేత పుష్కరిణిలో కూర్మనాథుడు, కలెక్టర్ బంగ్లా సమీపంలోని నాగావళి నదిలో వేంకటేశ్వర స్వామి, బలగ మణిగంగ పుష్కరిణిలో అయ్యప్పస్వాముల తెప్పోత్సవ వేడుకలు శుక్రవారం కన్నుల పండువగా సాగాయి. భక్తులు భారీగా తరలివచ్చి వేడుకలు తిలకించారు.



శ్రీకూర్మంలో జరిగిన తెప్పోత్సవంలో పాల్గొన్న భక్తులు

● శ్రీకూర్మంలో కూర్మనాథుడు

గార: పవిత్ర కార్తీక ద్వాదశి పర్వదినాన శ్రీకూర్మనాథుడు శ్వేత పుష్కరిణిలో శుక్రవారం తెప్పపై అమ్మవార్లతో కలసి విహరించారు. ముందుగా వసుదర్శన్ ఆళ్వార్ ఉభయనాంచార్లతో (శయనబేరం) కలిసి గ్రామ పురవీదుల్లో మేళతాళాలు మధ్య ఊరేగింపు నిర్వహించి మత్స్యనారాయణ స్వామి మెట్ల వద్ద ముందుగా సిద్ధం చేసిన పది తెప్పలపై వేంచింపజేశారు. శ్వేతపుష్కరిణిలో ఐదు సార్లు ప్రదక్షిణ జరిపించారు. ఆలయ ధ్వజస్తంభం రేవు వద్దకు వచ్చి నైవేద్యాన్ని తీసుకువెళ్లి శ్వేతపుష్కరిణి మధ్యలో ఉన్న ఉగ్రనరసింహునికి అర్చకులు నివేదించారు. వేడుకల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా గార సీఐ ఎస్.కామేశ్వరరావు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. జెడ్పీటీసీ మార్పు సుజాతమ్మ, ఈవో జి.గురునాథం, వైస్ ఎంపీపీ అంధవరపు బాలకృష్ణమూర్తి, సర్పంచ్ జి.అనిత, మార్పు పృథ్వీరాజ్, పాలక మండలి సభ్యులు డబ్బీరు వాసుదేవరావు, అనుపోజు నాగరాజు, బోర కృష్ణవేణి, పూడి కమల, పొన్నాడ రుషి, బరాటం నాగరాజు, ప్రధానార్చకులు చామర్తి సీతారామనృసింహాచార్యులు, అర్చకులు దాసుబాబు, పద్మనాభాచార్యులు, శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు. సతివాడ సర్పంచ్ యాళ్ల నారాయణమూర్తి భక్తులకు ప్రసాద వితరణ చేశారు.



తెప్పోత్సవాన్ని తిలకిస్తున్న భక్తులు

అరసవల్లిలో ఆదిత్యుడు

అరసవల్లి: ప్రత్యక్షదైవం అరసవల్లిలో క్షీరాబ్ది ద్వాదశి పర్వదినం సందర్భంగా శుక్రవారం హంసనావికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సూర్యనారాయణుడు ఉషాపద్మినిఛాయా దేవేరులతో హంసవాహనుడై దర్శనమిచ్చారు. వేలాది మంది భక్తుల సమక్షంలో హంసవాహనంపై విహరించారు. పవిత్ర ఇంద్రపుష్కరిణిలో 12 సార్లు స్వామి వారు వాహనంపై విహరించి భక్తులకు సంపూర్ణ ఆరోగ్య ప్రాప్తిరస్తు అంటూ దీవించారు.



ప్రత్యేక అలంకరణలో హంసనావ



ఉత్సవమూర్తులను తీసుకొస్తున్న భక్తులు



స్వామివారికి హారతిస్తున్న ప్రధానార్చకులు ఇప్పిలి శంకరశర్మ

● నాగావళిలో వేంకటేశుడు



నదిలో విహరిస్తున్న భూనీలా సమేత శ్రీవేంకటేశ్వరస్వామి

శ్రీకాకుళమ కల్చరల్: పాత శ్రీకాకుళంలోని కలెక్టర్ బంగ్లా సమీపంలోని కల్యాణ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో కార్తీక ద్వాదశి పూజలు ఘనంగా నిర్వహించారు. ఆలయాన్ని ఆనుకుని ఉన్న నాగావళి నదిలో భూనీలా సమేత వేంకటేశ్వర స్వామి తెప్పోత్సవం ఘనంగా జరిగింది. అంతకు ముందు అర్చకులు బూరాడ కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి 16 రకాల హారతులు సమర్పించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవాధ్యక్షుడు లోకనాథం నందికేశ్వరరావు, కమిటీ అధ్యక్ష కార్యదర్శులు యోగేశ్వరరావు, బెహరా నాగేశ్వరరావు, భక్తులు పాల్గొన్నారు.



స్వామివారిని ఊరేగింపుగా తీసుకొస్తున్న దృశ్యం

● బలగలో అయ్యప్ప స్వామి

శ్రీకాకుళం కల్చరల్: బలగ అయ్యప్పస్వామి ఆలయం వద్ద తెప్పోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రధాన అర్చకులు దేవరకొండ శంకరనారాయణ శర్మ నేతృత్వంలో స్వామివారి ఉత్సవ మూర్తిని పల్లకీలో ఉంచి ఏకాదశ ఛత్రాలతో ఆలయం చుట్టు తిరువీధి నిర్వహించారు. భక్తులు స్వామివారికి మహా కర్పూర హారతి ఇచ్చారు. అనంతరం స్వామివారిని మణిగంగ పుష్కరిణిలో విహరింపజేశారు. ఈ సందర్భంగా భక్తులు స్వామికి దీపాలతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఆలయ సహ అర్చకులు కిరణ్‌కుమార్, కమిటీ అధ్యక్షులు రెడ్డి చిరంజీవులు, కార్యదర్శి రాజారావు తదితరులు పాల్గొన్నారు.



దీపాల వెలుగులో అయ్యప్పస్వామి



మణిగంగ పుష్కరణిలో స్వామివారు

● నాగావళి నదికి హారతులు



నాగావళి నదికి హారతి ఇస్తున్న స్వామీజీ

శ్రీకాకుళం కల్చరల్: బలగ నాగావళి నదీతీరంలోని బాల త్రిపుర కాలభైరవ పీఠం దేవాలయంలో శుక్రవారం కార్తీక క్షీరాబ్ది ద్వాదశి సందర్భంగా నాగావళి నదికి హారతులు ఇచ్చారు. ముందుగా పీఠం నిర్వాహకులు గణేష్ గురూజీ ఆధ్వర్యంలో అమ్మవారికి అభిషేకాలు అర్చనలు చేశారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



అభిషేకం అనంతరం అమ్మవారు


అర్హులందరికీ సంక్షేమ పథకాలు



లావేరు: బుడతవలసలో మాట్లాడుతున్న ప్రజాప్రతినిధులు



జి.సిగడాం: బాతువలో సంక్షేమాన్ని వివరిస్తున్న నాయకులు



గార:సంక్షేమ బోర్డు ఆవిష్కరిస్తున్న ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు

గార: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సిద్ధాంతమని వైఎస్సార్‌సీపీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు అన్నారు. శుక్రవారం అంపోలు పంచాయతీ చల్లపేట సచివాలయ పరిధిలో ఎంపీపీ గొండు రఘురామ్ ఆధ్వర్యంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి పథకాలు పారదర్శకంగా అందించడంలో ప్రభుత్వం విజయవంతమైందన్నారు. కుల, మత, ప్రాంత అన్న భేదం లేకుండా అర్హులందరికీ పథకాలు అందించాలన్నదే ప్రభుత్వం ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గొండు జయరామ్, మండల పార్టీ కన్వీనర్ పీస గోపి, వైస్ ఎంపీపీ అరవల రామకృష్ణ, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ ముంజేటి కృష్ణమూర్తి, కొయ్యాన నాగభూషణం, పొదిలాపు రామజోగి, ఎంపీడీవో సంజీవ రమణయ్య, గుజ్జల అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

బాతువలో..

జి.సిగడాం: బాతువ గ్రామ సచివాలయంలో వై ఏపీ నీడ్ జగన్ కార్యక్రమాన్ని నాయకులు శుక్రవారం నిర్వహించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన అన్నిహామీలను నెరవేర్చారని నాయకులు అన్నారు. ఎంఎల్‌వో కీర్తి గౌరీశంకరరావు, పంచాయతీ కార్యదర్శి కూనిబిల్లి కోటి, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

చిన్నకొత్తకోటలో..

ఎచ్చెర్ల, లావేరు: లావేరు మండలం బుడతవలసలో శుక్రవారం వై నీడ్స్ ఏపీ జగన్ కార్యక్రమాన్ని చేపట్టారు. పార్టీ జెండాను నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక ఆహ్వానితుడు రొక్కం బాలకృష్ణ ఉన్నారు.

రానున్న 20 ఏళ్లకు జనాభాకు అనుగుణంగా మాస్టర్‌ప్లాన్

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): కార్పొరేషన్ పరిధిలో రానున్న 20 ఏళ్లలో పెరిగే జనాభాకు తగ్గట్టుగా రోడ్లు వెడల్పు చేసి అభివృద్ధి చేసే దిశగా అడుగులు వేస్తున్నామని, నగరాన్ని విస్తరించేందుకు మాస్టర్ ప్లాన్ ఎంతగానో ఉపయోగపడుతుందని జాయింట్ కలెక్టర్ నవీన్ అన్నారు. శ్రీకాకుళం బాపూజీ కళామందిర్‌లో కొత్త మాస్టర్‌ప్లాన్‌పై సలహాలు, సూచనలు, ప్రజాభిప్రాయ సేకరణ, అవగాహన సదస్సును కమిషనర్ చల్ల ఓబులేసు, సుడా పీవో రామ్మోహన్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ కార్లు, ద్విచక్ర వాహనాలు పెరిగిన నేపథ్యంలో సిటీ ఔట్ కట్స్ మీదుగా రోడ్ల విస్తరణ చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్పొరేషన్‌తో పాటు మరో 11 మండలాలకు సైతం మాస్టర్‌ప్లాన్ వర్తిస్తుందని, వారంతా అభివృద్ధికి సహకరించాలని కోరారు.

వ్యాపారులకు ఇబ్బంది లేకుండా..

అనంతరం ప్రముఖులు, ఇంజినీర్లు మాట్లాడుతూ ఇప్పటికే పలుమార్లు విస్తరణ చేసిన రోడ్లే కాకుండా మిగిలిన అన్ని రహదారులు విస్తరణకు ప్లాన్‌చేయాలని కోరారు. వ్యాపార సమూహాలకు అనువుగా ఉన్న చోట భవనాలకు ఎటువంటి ఇబ్బందిలేకుండా చూడాలన్నారు. సలహాలు, సూచనలు స్వీకరించే గడువు డిసెంబర్ 5 కాకుండా మరో రెండు నెలలు పొడిగించాలని కోరారు. నదీతీర ప్రాంతంలో ఉండే గట్టుమీద 100 అడుగులు రోడ్లు వేసి ట్రాఫిక్ మళ్లించాలన్నారు. చిన్నబరాటంవీధి, రైతుబజారు రోడ్డు, ఇలిసిపురం, తోటపాలెం రోడ్లు వెడల్పు చేసినా రోడ్లపైనే ద్విచక్రవాహనాలు నిలిపివేయడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని చెప్పారు. కార్యక్రమంలో డీటీసీపీఓ రామ్మోహన్, ఏసీపీ రమణమూర్తి, ఆర్అండ్‌బీ ఎస్ఈ, టీపీఓ ఉమామహేశ్వరరావు, ఎంఈ సుగుణాకరరావు, లైసెన్స్‌డు ఇంజినీర్లు హారికా ప్రసాద్, దుంగ సుధాకర్, క్రెడాయ్ అధ్యక్షుడు చక్రవర్తి, చల్ల శ్రీను, ఊన్న నాగరాజు, విజయ్‌కుమార్, అచంటి రాము తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జేసీ నవీన్

సమస్యల పరిష్కారానికి వైఎస్సార్ ఈఈప కృషి



డీపీటీవోకు స్వీట్లు పంపిణీ చేస్తున్న సంఘ ప్రతినిధులు

శ్రీకాకుళం అర్బన్: ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఆర్టీసీ వైఎస్సార్ ఎంప్లాయీస్ అసోసియేషన్ నిరంతరం కృషి చేస్తుందని సంఘ జిల్లా అధ్యక్షుడు నాగిని నరేష్‌కుమార్ అన్నారు. అసోసియేషన్‌కు ప్రభుత్వం గుర్తింపునిచ్చిన నేపథ్యంలో శుక్రవారం జిల్లా ప్రజారవాణా అధికారి ఎ.విజయ్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా నరేష్‌కుమార్ మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఉన్నతాధికారులు కృషిచేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు జి.పి.రావు, ప్రతినిధులు ఎండీ బాషా, ఎం.ఆటకేశ్వరరావు, శ్రీకాకుళం ఒకటి, రెండు డిపోల అధ్యక్ష కార్యదర్శులు చిరంజీవి, జి.ఆర్.బాబు, పి.నవీన్ బాబు, ఎస్.రమణ, బి.ఎ.రావు, మల్లికార్జునరావు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

జాతీయ సెమినార్‌కు అన్నంనాయుడు

శ్రీకాకుళం పాతబస్టాండ్: విశాఖపట్నంలో రెండు రోజుల పాటు జరిగే న్యాయ విభాగం జాతీయ స్థాయి సెమినార్‌కు జిల్లా నుంచి న్యాయవాది కూన అన్నంనాయుడు హాజరయ్యారు. ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ తరఫున జిల్లా నుంచి ఆయనకు ఆహ్వానం అందింది.

సర్వేశ్వరపురంలో ఉచిత వైద్య శిబిరం

జి.సిగడాం: సర్వేశ్వరపురం గ్రామంలో మిరాకిల్ బాపిస్టు చర్చి రెండో వార్షికోత్సవం సందర్భంగా కిమ్స్, జెమ్స్ రీసెర్చ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు చందక సతీష్ శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో పాస్టర్ ఆర్.షడ్రక్, పద్మ, నాయకులు చందక మహేశ్వరావు, గోపాల కృష్ణంరాజు, డమరసింగి ఆదినారాయణ, కూర్మారావు, ఈశ్వరరావు, అల్లబోయిన సత్యన్నారాయణ, కుమరాపు శ్రీనివాసరావు ఉన్నారు.

జోనల్ మీట్‌లో అంపోలు విద్యార్థుల ప్రతిభ

గార: కె.మత్స్యలేశంలోని బుద్ధా పాఠశాలలో ఇటీవల జరిగిన గ్రిగ్స్ పోటీల్లో అంపోలు విద్యార్థులు ప్రతిభ చాటారు. శ్రీకాకుళం, నరసన్నపేట మండలాలకు చెందిన పాఠశాల విద్యార్థులు పాల్గొనగా.. అంపోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆల్ రౌండ్ చాంపియన్‌షిప్ సాధించింది. విద్యార్థులను హెచ్‌ఎం జ్యోతి లక్ష్మీనారాయణ, పీడీ టి.శ్రీనివాసరావు, ఎల్.సీతారామరాజు, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

వెల్‌నెస్ సెంటర్ సందర్శన

ఎచ్చెర్ల/లావేరు: ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని డబ్ల్యూహెచ్‌వో ఇమ్యూనైజేషన్ కన్సల్టెంట్ డాక్టర్ వంశీ అన్నారు. లావేరు మండలం బుడుమూరు గ్రామంలోని హెల్త్‌వెల్‌నెస్ సెంటర్‌ను శుక్రవారం సందర్శించారు. కార్యక్రమంలో పోగ్రాం హెచ్‌ఈవో తిరుమలరావు, హెల్త్ అసిస్టెంట్ ఆర్.శ్యామసుందరరావు, ఎంఎల్‌హెచ్‌పీ భారతి, ఏఎన్‌ఎం వరహాలు ఉన్నారు.

ఆటోడ్రైవర్ దౌర్జన్యం

శ్రీకాకుళం క్రైమ్ : ఓ ఆటోవాలా ఆపమన్న స్టేజీలో ఆపకపోగా.. స్పీడుగా కొద్దిదూరం వెళ్లి ఇద్దరు మహిళలను నెట్టివేసిన ఘటన జిల్లాకేంద్రం సమీపంలో గురువారం రాత్రి జరిగింది. సీఐ కామేశ్వరరావు, బాధితులు తెలిపిన వివరాల మేరకు.. గార మండలం శిమ్మపేటకు చెందిన మెండ భవానీ జిల్లా కోర్టులో డీఎల్ఎస్‌సీలో ఔట్‌సోర్స్ అటెండరుగా పనిచేస్తోంది. గురువారం విధులు ముగిశాక అరసవిల్లి మిల్లు జంక్షన్ వద్ద ఆటో ఎక్కించడంతో శిమ్మపేటకు చెందిన మరో యువతితో (లిఖిత) కలిసి కూర్చుంది. అప్పటికే మరో మహిళ ఆటోలో ఉంది. ఇద్దరూ ఆభరణాలు ధరించి ఉన్నారు. అరసవిల్లిలో ఒకామె దిగి వెళ్లిపోయింది. సాయంత్రం 6.30 గంటలకు ఆటో శిమ్మపేట చేరినా ఆపకపోవడంతో భవానీ కేకలు వేసింది. అయినా ఆపకుండా భవానీని బయటకు నెట్టేశాడు. గాయపడిన భవానీని రిమ్స్‌లో చేర్చి చికిత్స అందించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

మహాసభ సభ్యుల నిరసన

రణస్థలం: జె.ఆర్.పురం పంచాయతీ గరికిపాలెం సమీపంలో ఉన్న అంబేడ్కర్ విగ్రహం చూపుడు వేలు విరిగిపోయింది. దీనికి కారకులైనవారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని ఏపీ దళిత మహాసభ సభ్యులు కోరారు. ఈ మేరకు విగ్రహం వద్ద శుక్రవారం నిరసన తెలియజేశారు. మహాసభ రణస్థలం మండల శాఖ అధ్యక్షుడు పల్ల నీలయ్య, మండల గౌరవ అధ్యక్షుడు సాకేటి పోతయ్య, ప్రధాన కార్యదర్శి కుప్పిలి పైడిరాజు, ఆర్గనైజింగ్ కార్యదర్శి దుక్క ఆదినారాయణ, ఉపాధ్యక్షులు పల్ల అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

సనాతన ధర్మ పరిరక్షణకు కృషి

రణస్థలం: సనాతన ధర్మ పరిరక్షణకు, హిందూ ధర్మాన్ని బలోపేతం చేసేందుకు అయ్యప్ప దీక్ష పరిరక్షణ సమితి కృషి చేస్తుందని అఖిల భారత అయ్యప్ప దీక్ష పరిరక్షణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి.వి.ఎస్.ఎన్ మూర్తి గురుస్వామి తెలిపారు. మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన అయ్యప్ప పడిపూజలో జిల్లా ప్రధాన కార్యదర్శులుగా కొన్ని వెంకటరావు, నాజాన కళా వెంకటరావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బలివాడ శ్రీనివాసరావు, దన్నాన లక్ష్మణ గురుస్వామి ఉన్నారు.

రోగులకు తక్షణమే వైద్యసేవలు

గార: రోగులకు తక్షణమే వైద్యసేవలందాలని ఎంపీపీ గొండు రఘురామ్ సూచించారు. శుక్రవారం గార పీహెచ్‌సీలో అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. పీహెచ్‌సీలో అవసరమైన సౌకర్యాలు కల్పించాలని తీర్మానించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మార్పు సుజాతమ్మ, సర్పంచ్ మార్పు పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు తప్పనిసరి

శ్రీకాకుళం న్యూకాలనీ/పాతబస్టాండ్: శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల సెమినార్ హాలులో తహసీల్దార్ కార్యాలయం, ఎన్.ఎస్.ఎస్ యూనిట్–2 సంయుక్తంగా ఎస్‌వీఈఈపీ–2024 కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సురేఖ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో శ్రీకాకుళం తహసీల్దార్ ఎం.వెంకటరావు, ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్ ఓ.హేమసుందర్, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ శ్రీనివాసరావు పాత్రో, బీఎస్ వెంకట చలమయ్య, వైస్ ప్రిన్సిపాల్ ఎం.వి.సత్యనారాయణ, డాక్టర్ ఓ.రామారావు, సీపీ వెంకటేశ్వరరావు, కె.చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

ఆదిత్యుని సన్నిధిలో లీగల్ మెట్రాలజీ డీసీ

అరసవల్లి : ప్రత్యక్ష దైవం అరసవల్లి సూర్యనారాయణ స్వామిని విజయనగరం జోన్ లీగల్ మెట్రాలజీ డిప్యూటీ కంట్రోలర్ బి.మధుసూదన రెడ్డి శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో వి.హరిసూర్యప్రకాష్, అర్చక బృందం గౌరవ స్వాగతం పలికి అంతరాలయ దర్శనం చేయించారు. అనివేటి మండపంలో వేదాశీర్వచనాన్ని, తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో అర్చకులు ఇప్పిలి రంజిత్ శర్మ తదితరులు పాల్గొన్నారు.